పత్రికాప్రకటన కాకినాడ జనవరి 01,2020.

దళారీల ప్రమేయం లేకుండ ఉత్పత్తిదారులే నేరుగా అమ్మకాలు జరపడానికి హస్తకళా వస్తువులు చేనేత వస్త్రముల ప్రదర్శన మరియు అమ్మకం ద్వారా లేపాక్షి క్రాఫ్ట్ బజార్ వేదికను ఏర్పాటు చేసిందని దీనిని ప్రజలందరూ వినియోగించుకోవాలని జిల్లా కలక్టరు డి.మురళీధర్ రెడ్డి తెలిపారు.

బుధవారంనాడు కాకినాడ నాగమల్లితోట జంక్షన్ లో గల లేపాక్షి హేండ్ క్రాఫ్ట్ ఎంపోరియం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లేపాక్షి క్రాఫ్ట్ బజార్ - 2020 ఎగ్జిబిషన్ మరియు ప్రదర్శనను కలక్టరు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన గావించి ప్రదర్శనలో ఏర్పాటు చేసిన స్టాల్సను తిలకించారు. ఈ సందర్భంగా కలక్టరు మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న వివిధరకాల హస్తకళా వస్తువులను, చేనేత వస్త్రములను గుర్తించి వాటికి సరియైన మార్కెటింగ్ సౌకర్యము కల్పించి తద్వారా హస్తకళాకారుల జీవన ప్రమాణాలను మెరుగు పర్చడం ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ ముఖ్య ఉద్ధేశ్యమన్నారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో లేపాక్షి విక్రయశాలల ద్వారా రాష్ట్రంలోని హస్తకళాకారులు తయారు చేసిన వివిధ రకాల హస్తకళావస్తువులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించబడిందని కలక్టరు తెలిపారు. అలాగే 60 సం. దాటిన వృద్ద హస్తకళాకారులకు ప్రతి నెల 500రూ.లు చొప్పున పింఛను సౌకర్యము, హస్తకళాకారుల వృత్తి నైపుణ్యం పెంచడానికి, క్రొత్త కళాకారులను ప్రోత్సహించడానికి అన్ని హస్తకళలలో వృత్తి, నైపుణ్య శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎగ్జిబిషన్ లో పాల్గొను కళాకారులకు గుర్తింపు కార్డులు టి.ఏ మరియు డి.ఏ తదితర సౌకర్యాలు కల్పించడంతో పాటు సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని కలక్టరు తెలిపారు. హస్తకళలకు విస్తృత ప్రచారాలు, హస్తకళల వ్యాపార అభివృద్ధికి, హస్తకళలపట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించుటకు నాబార్డ్ సహకారంతో ఈ ప్రదర్శన మరియు అమ్మకము చేపడుతున్నారని కలక్టరు తెలిపారు.

కాకినాడ లేపాక్షి హస్తకళల ఎంపోరియం మేనేజర్ సిహెచ్.వీరబాబు మాట్లాడుతూ లేపాక్షి క్రాఫ్ట్ బజార్ 2020 జనవరి 1 నుండి 12 వ తేదీ వరకు ఉదయం 10గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ఉంటుందని ఆదివారం మరియు శలవు దినాల్లో కూడ తెరవబడునన్నారు. మొత్తం 95షాపులు ఏర్పాటు చేయడం జరిగిందని ఉత్పత్తిదారులు వారు తయారు చేసిన వస్తువులు, వస్త్రములపై 10 శాతము డిస్కౌంట్ ఇస్తారని తెలిపారు. ఈ ప్రదర్శన మరియు అమ్మకం నూతన సంవత్సరం మరియు సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేయడం జరిగిందని కాకినాడ నగర మరియు గ్రామీణప్రజలు దీనిని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ ప్రదర్శన అమ్మకంలో కోటి రూ.లు వరకు అమ్మకాలు జరుగవచ్చని ఆయన తెలిపారు. అలాగే కొండపల్లి బొమ్మలు, ఏటికొప్పాక బొమ్మలు, బంజారా- క్రోచెట్ లేస్, ఆర్టిఫియల్ జ్యూవెలరీ, బొబ్బిలివీణలు, కలంకారి పెయింటింగ్స్, మదనపల్లిసాటరీ, జ్యూట్ బ్యాగ్స్ షరాన్‌పూర్ ఉడ్ కార్వింగ్, లేదర్ వేర్, కాటన్ దర్రిస్, ఉలెన్ కార్పెట్స్, సిరామిక్ ఐటమ్స్ హైదరాబాదు పెరల్స్ అమ్మబడునన్నారు. అదే విధంగా చీరలు, డ్రెస్ మెటీరియల్స్, మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, గద్వాల్, పోచంపల్లి, ధర్మవరం, నారాయణపేట, చీరాల, కలంకారి, బెంగాల్ కాటన్‌చీరలు, గాగ్రాచోళి, కాటన్‌చీరలు, ప్రి ంట్, బెడ్ షీట్స్, ఖాధీ మెటీరియల్, తదితర వస్త్రములు ప్రదర్శన మరియు అమ్మకము చేయబడునన్నారు.

ఈ ప్రారంభ కార్యక్రమంలో లేపాక్షి ఉద్యోగులు రాజా, సత్యనారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)